క్లుప్తంగా

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



పాలకోడేరులో ప్రారంభించిన చలివేంద్రం

పాలకోడేరు: స్థానిక గౌడ్ సెంటర్లో పురాణా దిమ్మ వద్ద శుక్రవారం మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. తొంటా చిట్టియ్య జ్ఞాపకార్థం వారి కుమారులు పెద్దిరాజు, స్వామి ఈ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే మరికొన్ని రోజులు చలివేంద్రం కొనసాగిస్తామన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం



దాతలకు విరాళం బాండ్ పత్రాన్ని అందిస్తున్న ఆలయ సూపరింటెండెంట్ గిరిజారాణి

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఒక భక్తుడు శుక్రవారం రూ.1,00,001 విరాళంగా అందజేశారు. భీమవరానికి చెందిన డి.నాగప్రసాద్ రాజు, సునీత దంపతులు ముందుగా కుటుంబ సమేతంగా స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమచేశారు. ఈ సందర్భంగా దాత దంపతులకు ఆలయ సూపరింటెండెంట్ గిరిజారాణి విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

నిండుకుండలా మంచినీటి చెరువులు



దుంపగడపలో నిండుకుండను తలపిస్తున్న మంచినీటి చెరువు

ఆకివీడు: వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ముందస్తుగా మంచినీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపారు. అలాగే వంతులవారీగా సాగునీరు అందిస్తుండడంతో వ్యవసాయ సాగు గట్టెక్కింది. చాలా గ్రామాల్లో వరి కోతకు సిద్ధంగా ఉంది. మరొక వంతు నీరు అందితే జిల్లాలో సాగుకు నీరు సరిపోతుందని రైతులు చెబుతున్నారు. అలాగే కాలువలు మూసివేసే సమయానికి మరోమారు మంచినీటి చెరువులకు నీరు నింపుకునే అవకాశం ఉంటుంది. దీంతో మళ్లీ కాలువల వదిలే సమయం వరకూ నీటిఎద్దడి ఉండదని గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. పలు గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకం ద్వారా శివారు ప్రాంతాలకు మంచినీటి సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం ఇటీవల పైప్‌లైన్ల విస్తరణ, ఓహెచ్ఎస్ఆర్‌ల నిర్మాణం పూర్తి చేశారు. దీంతో శివారు ప్రాంతాలకు కూడా తాగు నీరందుతోంది. గతంలో ఆయా ప్రాంతాలకు మంచినీటి సరఫరాకు అవకాశం లేక ట్యాంకర్ల ద్వారా నీటిని ప్రజలకు అందజేసేవారు. ఆ దుస్థితి నుంచి ప్రజలు బయటపడ్డారు.

సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలి



చిత్రభానును సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణంరాజు

భీమవరం: విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలే కాకుండా సామాజిక, న్యాయపరమైన అంశాలపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని ప్రముఖ న్యాయవాది విద్యావేత్త, డాక్టర్ ఎం.చిత్రభాను సూచించారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నల్ కమిటీ, సివిల్ ఇంజినీరింగ్ సంయుక్త ఆధ్వర్యంలో × యాంప్లిఫైయింగ్ ఉమెన్స్ వాయిస్ ఇన్ ది పర్సూట్ ఆఫ్ జస్టిస్ అనే అంశంపై జరిగిన సదస్సులో ఆమె మాట్లాడారు. కార్యక్రమానికి ఇంటర్నల్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ బి హెచ్‌వీఎస్ లక్ష్మి అధ్యక్షత వహించారు. డాక్టర్ చిత్రభాను మహిళల చట్టాలపై అవగాహన కల్పిస్తూ చట్టం ముందు అందరూ సమానులేనని ఒక్కోసారి న్యాయం జరగకపోయినా అమ్మాయిలందరూ ఎప్పుడు జాగ్రత్తతో ఉండాలని సూచించారు. ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ డాక్టర్ బీహెచ్‌వీఎస్ లక్ష్మి మాట్లాడుతూ మహిళల్లో చైతన్యం కోసం ఇటువంటి సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిత్రభానును కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె వి మురళీకృష్ణ రాజు ఘనంగా సత్కరించారు. డాక్టర్ పీవీఎస్ లక్ష్మి అపర్ణ, పి.భువనేశ్వరి, శ్రీ బాల పాల్గొన్నారు.

అట్టహాసంగా నామినేషన్లు

భీమవరంలో ఎమ్మెల్యే గ్రంధి, ఉండిలో పీవీఎల్ నామినేషన్ల దాఖలు



నామినేషన్ వేయడానికి పార్టీ శ్రేణులతో ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



ఉండిలో నామినేషన్ దాఖలు చేసి బయటకు వస్తున్న పీవీఎల్ నరసింహరాజు

భీమవరం(ప్రకాశం చౌక్): ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం భీమవరం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. భీమవరం ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి శ్రీనివాసుల రాజుకు నాలుగు నామినేషన్ సెట్లు అందజేశారు. నామినేషన్‌కు ముందు ఆయన పట్టణంలోని శ్రీమావుళ్లమ్మ వారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీదాసాంజనేయస్వామి, వినాయకుని, సాయిబాబా, వెంకటేశ్వరస్వామి వారి ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన నివాసం నుంచి నామినేషన్ వేయడానికి బయలుదేరారు. అయితే ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేస్తున్నారనే సమాచారంతో భీమవరం నియోజవర్గం రెండు మండలాలు, పట్టణంలోని 39 వార్డుల నుంచి వేలాదిగా పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు స్వచ్ఛందంగా తరలిరావడంతో భీమవరం జనసంద్రంగా మారింది. భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణుల ర్యాలీ మధ్య ఆయన నడుచుకుంటూ వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 2014లో అవకాశం కల్పించారన్నారు. తర్వాత 2019లో మరోసారి అవకాశం కల్పించడంతో భీమవరం ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచి ఐదేళ్ల పాటు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి నా శక్తి మేర అభివృద్ధి, సేవ చేశానన్నారు. ప్రజల,దేవుని ఆశీస్సులతో జగన్ మోహన్‌రెడ్డి నాకు ఈసారి కూడా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా ఆయనను రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, ఏపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మేడిద జాన్సన్, పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వేగిరాజు రామకృష్ణంరాజు, గోకరాజు రామం, గ్రంధి శ్రీనివాస్ సోదరులు గ్రంధి బాలజీ, గ్రంధి చల్లరావు, కుమారులు గ్రంధి రవి తేజ, సునీల్, సాగర్, కుటుంబ సభ్యులు తదితర పలువురు ప్రముఖులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జగన్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

ఉండి: తనపై నమ్మకం ఉంచి రెండోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆయన రెండు సెట్లు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలనే కాకుండా సొంతపార్టీ వారినే మోసం చేసే తెలివితేటలు చంద్రబాబుకే సొంతమన్నారు. అందుకే ఉండి ఎమ్మెల్యే సీటు విషయంలో చంద్రబాబు వల్ల ముగ్గురు రామరాజులు కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. నమ్మకానికి నిలువెత్తు రూపం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అందుకే గత వారంలో ఉండి వచ్చిన వైఎస్ జగన్‌ను చూసేందుకు ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారని, కానీ చంద్రబాబు వస్తే ఆ నలుగురు తప్ప మరెవ్వరూ రావడం లేదన్నారు. ఎవరికి ఓటు వేస్తే మంచి జరుగుతుందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలపరిచిన వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మేడిద జాన్సన్, భీమవరం నియోజకవర్గ పరిశీలకుడు మోటుపల్లి గంగాధరరావు, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, శిరీష విశ్వనాథరాజు, జెడ్పీటీసీలు రణస్తుల కనకదుర్గ మహంకాళి, యండగండి శ్రీను, వైఎస్సార్ సీపీ నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

పీవీఎల్ నామినేషన్‌కు తరలిన నేతలు



ఉండిలో పీవీఎల్‌ను కలిసిన శృంగవృక్షం సర్పంచ్ సూరిబాబు, పార్టీ నేతలు

పాలకోడేరు: ఉండి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పీవీఎల్ నరసింహరాజు శుక్రవారం ఉండిలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పాలకోడేరు మండలం నుంచి వైఎస్సార్ సీపీ నేతలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. ర్యాలీగా వెళ్లిన వారిలో ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ చేకూరి నరేంద్రరాజు, పార్టీ మండల కన్వీనర్ కటిక శ్రీదేవి, భూపతిరాజు వంశీకృష్ణమరాజు, బొల్లా శ్రీనివాస్, పెన్మత్స శ్రీనివాసరాజు, దుండి అశోక్ బాబు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు డాక్టర్ డీఆర్ స్వర్ణలత, దెందుకూరి వెంకటరాజు, శివకోడు హనుమంతరావు, కొండేటి లాజరు, గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు, జాలే సునీత, దొడ్డా విసు, పెన్మెత్స సీతారామరాజు, చిల్లా రత్నరాజు, గోడి భూషణం, చేబోలు నాగేశ్వరరావు, మైలాబత్తుల వెంకట్రావు, బలే చిట్టిబాబు, గెద్దం జోషి, సర్పంచులు చింతపల్లి వెంకటనారాయణ, జంగం సూరిబాబు, ఇంజేటి మరియమ్మ, కడలి నాగేశ్వరి, కడలి విజయలక్ష్మి, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు, అభిమానులు ఉన్నారు.

రెండోరోజు 8 నామినేషన్ల దాఖలు

ఉండి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ ప్రక్రియలో రెండోరోజు శుక్రవారం 8 నామినేషన్లు దాఖలైనట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య తెలిపారు. వీటిలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా డమ్మీగా ఆయన సోదరుడు పీ గోపాలకృష్ణంరాజు రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి వేగేశ్న వెంకటగోపాలకృష్ణంరాజు మూడ సెట్లు, టీడీపీ అభ్యర్థిగా కనుమూరు రఘురామకృష్ణంరాజు తరఫున ఆయన సతీమణి రమాదేవి నామినేషన్ దాఖలు చేసినట్లు జేసీ తెలిపారు. ఎన్నికల అధికారులు నామినేషన్లను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం స్వీకరించినట్లు ఆయన చెప్పారు.

సంక్షేమ పాలనే భరోసా



మావుళ్లమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



నామినేషన్ అనంతరం ప్రచారంలో భాగంగా ఓట్లు అభ్యర్థిస్తున్న గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పాలనే భరోసాగా దేవుళ్ల, ప్రజల ఆశీస్సులు తీసుకుని భీమవరంలో తొలి నామినేషన్ దాఖలు చేశాన్నాని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నామినేషన్ దాఖలు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల్లో ఆర్థిక అసమానతలను తొలగించే విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, పట్ల ముఖ్యమంత్రి జగన్‌మోహరెడ్డి తీసుకున్న చర్యలు ప్రజలకు భరోసాగా, విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటగా తీర్చిదిద్దడానికి మేలు చేశాయన్నారు. అన్నారు. కరోనాలో సైతం కూడా హామీలు అమలు చేసిన ఘనత దేశంలో ఆయనకే దక్కిందన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని ఏదో విధంగా గద్దె దింపి ప్రజలకు మేలు జరగకుండా చూడాలని చంద్రబాబు ఆయన కూటమి పనిచేస్తుందన్నారు. కుటమి కుట్రలను గట్టి తిప్పి కొట్టడానికి ప్రజలు స్థిదంగా ఉన్నారన్నారు. సంక్షేమంతో పేదరికం నుంచి బయట పడిన ప్రజలు జగన్‌కు ఓటు వేసి రుణం తీర్చుకొవడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారన్నారు. మరోసారి ఆయన ముఖ్యమంత్రి అయితేనే అప్పుడే మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగుతుందని ప్రజలు బలంగా నమ్ముతున్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, కోడే యుగంధర్ ,విజయలక్ష్మి, నల్లం రాంబాబు, కొల్లి ప్రసాద్, చెలంకూరి వీర వెంకట సత్యనారాయణ, కడలి ధర్మారావు, గూడూరి ఓంకార్, నాగరాజు శ్రీనివాసరాజు, మానుకొండ ప్రదీప్, తిరుమల విజయ రామ్, మానేపల్లి నాగన్న బాబు, పాలవెల్లి మంగ, కానుబోయిన వెంకటరమణ, గాదిరాజు రామరాజు, వేంద్ర దుర్గా, చెల్లబోయిన సూర్యప్రకాష్, అల్లూరి నాగవల్లి, జవ్వాది సత్తిబాబు, బాలజీ, అభిరుచి రఘు, కొట్టి కుటుంబారావు, కోళ్ల బాలకృష్ణ, కామటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



రూపాంతర దేవాలయం వద్ద పాస్టర్ల నుంచి ఆశీస్సులు తీసుకుంటున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

నామినేషన్‌కు భారీగా వెళ్లిన పార్టీ శ్రేణులు

వీరవాసరం: భీమవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న గ్రంధి శ్రీనివాస్‌కు, నరసాపురం పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న గూడూరి ఉమాబాలకు మద్దతుగా వీరవాసరం మండలం నుంచి శుక్రవారం వైఎస్సార్సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ ఒక వైఎస్సార్ సీపీ మాత్రమేనని వివరించారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, మండల వ్యవసాయ సలహా మండల చైర్మన్ గోలగాని సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, నూకల కనకారావు, చవాకుల సత్యనారాయణ మూర్తి ,నాగరాజు వెంకట శ్రీనివాసరాజు ,పోలిశెట్టి సత్యనారాయణ, గెద్దం భాస్కరరావు ,చికిలే మంగతాయారు, నేతల జ్ఞాన సుందరరాజు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు కలగాలని ప్రార్థిస్తూ...



పెద్దింటి అమ్మవారి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నేతల పూజలు



సంతపేట నుంచి పెదమిరం పార్టీ కార్యాలయానికి ర్యాలీగా వెళుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

ఆకివీడు: వైఎస్సార్ సీపీ ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు, నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ నేతలు శుక్రవారం స్థానిక పెద్దింటి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మోటార్‌సైకిల్ ర్యాలీగా పెదఅమిరంలోని పార్టీ కార్యాలయానికి తరలివెళ్లారు. అక్కడ నుంచి నామినేషన్ వేసేందుకు వెళుతున్న పీవీఎల్ నరసింహరాజుకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు జరిపిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పూర్తి మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి మాట్లాడుతూ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మళ్లీ విజయకేతనం ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే.రసూల్ బీబీ, వైఎస్సార్ సీపీ మండల యూత్ కమిటీ అధ్యక్షుడు అన్యెం కృష్ణ, చిక్కాల చిన్నా, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, పట్టణ కమిటీ అధ్యక్షుడు అంబటి రమేష్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మేకా పార్వతి, మండల వ్యసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, కౌన్సిలర్ తిమ్మారెడ్డి మాధవి, జగన్, గుండా సుందరరామనాయుడు, కఠారి రామకృష్ణ, గంటా సుబ్బారావు, కుంకట్ల చంద్రావతి, గమిడి బుజ్జి, గంగయ్య, కుంచాడ బాబ్జీ, కుంకట్ల సత్యనారాయణ, గుర్రం హరినాథ్, ఇందుకూరి నారాయణరాజు, తోట శివాజీ తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఖర్చులపై నిఘా



నియోజకవర్గ అబ్జర్వర్ విక్రమాదిత్య మీనన్

ఉండి: ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై ప్రత్యేక నిఘా ఉంచాలని నియోజకవర్గ అబ్జర్వర్ విక్రమాదిత్య మీనన్ అన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఉండి తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిమితికి లోబడి అభ్యర్థులు ఎన్నికల ఖర్చులు చేయాలన్నారు. పరిమితి దాటిన ప్రతి ఒక్కరిపై నిబంధనల మేరకు చర్యలు ఉంటాయన్నారు. ఎవరైనా అభ్యర్థుల ఖర్చులపై ఫిర్యాదు చేస్తే తప్పకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

భీమవరం: దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని, వేసవిలో పాదచారులు కోసం చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రముఖ గుండె వైద్యులు వెంకటేశ్వరరావు, వాసవి జాగృతి ఇంటర్నేషనల్ పట్టణ అధ్యక్షుడు పత్రిపాటి శ్రీను అన్నారు. భీమవరం జేపీ రోడ్డులో ఆదిత్య డిగ్రీ కళాశాల, వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ సహకారంతో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ ఏం శ్రీనివాస్, ప్రిన్సిపాల్ అనురాధ, మావుల్లు, చెరుకువాడ రంగసాయి, దాయన చంద్రజీ, వాసవి జాగృతి ఇంటర్నేషనల్ కార్యదర్శి సబ్బిశెట్టి శ్రీనివాస గణేష్, కోశాధికారి సంకా గోపి పాల్గొన్నారు.

ఉండిలో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయం



పీవీఎల్ నరసింహరాజును అభినందిస్తున్న మోషేన్‌రాజు, కౌరు శ్రీనివాస్, జాన్సన్, శ్రీనివాసరాజు, రామరాజు



పార్టీ పెద్దల సమక్షంలో నామినేషన్ పత్రాలపై సంతకం చేస్తున్న పీవీఎల్ నరసింహరాజు

నియోజకవర్గ స్థాయి పార్టీ శ్రేణుల మధ్య నామినేషన్ పత్రాలపై సంతకం చేసిన పీవీఎల్

కాళ్ల: ఉండి నియోజకవర్గంలో టీడీపీ కంచుకోటను బద్దలుకొట్టి వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడడం ఖాయమని వైఎస్సార్ సీపీ ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు ధీమా వ్యక్తం చేశారు. కాళ్ల మండలం పెద అమిరం పార్టీ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య నామినేషన్ పత్రాలపై శుక్రవారం ఉదయం 10.58 గంటలకు ఆయన సంతకాలు చేశారు. ముందుగా మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మేడిద జాన్సన్, నియోజకవర్గ పరిశీలకురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ గోకరాజు రామరాజు పీవీఎల్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. వీరితో పాటు నియోజకవర్గ స్థాయిలో పార్టీ నేతలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి ఆయనకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పీవీఎల్ విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల్లో తాను ఓటమి చెందినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనపై నమ్మకం ఉంచి మరలా తనకు సీటు ప్రకటించారని ఆనంద వ్యక్తం చేశారు. ఈ ఐదేళ్లు తనకు వెన్నుదన్నుగా ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య నామినేషన్ పత్రాలపై సంతకం చేయాలనే సంకల్పంతో ఈరోజు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాళ్ల, ఉండి, ఆకివీడు, పాలకోడేరు, మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్లు, సొసైటీ చైర్మన్లు, మండల కన్వీనర్లు, ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి

భీమవరం: భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని మూడో వార్డుకు చెందిన జనసేన, టీడీపీ నాయకులు శుక్రవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైఎస్సార్ సీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా తాను పనిచేస్తున్నానని ప్రజలంతా తనకు సహకరించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ముగ్గల నాని, కురకుల నాని, నార్ని రామకృష్ణ, చింతపల్లి శ్రీను, ఎస్ కే చిట్టి, మల్లుల తులసి, కందుల సీతారాములు, ముద్దల రాజేష్, కరెళ్ళ బాబి, ఎస్.కె కోటి, మల్లుల కృష్ణ, కురకుల నాగరాజు, మనూరి దుర్గారావు తదితరులు ఉన్నారు. పార్టీ నాయకులు తోట భోగయ్య, మాదిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్